01ATP03_01ATP03.qxd 03-03-2024 PM 11:31 Page 1

నేడే పెనుకొండకు చంద్రబాబు రాక

వెనుకబడిన కళ్యాణదుర్గంలో అభివృద్ధిలో నా మార్కెంటో చూపిస్తా... అమిలినేని

ఆంధ్రాలో చంద్రబాబు,జగన్‌లను చూస్తే జాలేస్తోంది,

ఎన్నికల్లో వైసిపి,టిడిపిలను సాగ నంపాలి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ

భక్తుల కోర్కెలు తీర్చే సిద్ధాసనుడు హేమావతి హేంజేరు సిద్ధేశ్వరుడు

4

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 04 మార్చి 2024 పేజీలు : 04

02ATP27_02ATP27.qxd 03-03-2024 PM 11:03 Page 1

సీఎం జగన్ హయాంలో ఇంటింటా సంక్షేమం

- కంబదూరు పర్యటనలో భాగంగా వ్యాఖ్యానించిన శంకరనారయణ,తలారి రంగయ్య

కంబదూరు,మార్చి 3,ప్రభాతవార్త:

నాయకులకు స్వాగంతం పలుకుతున్న దృశ్యం

సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయ అని జిల్లా ఎంపి, కళ్యాణదుర్గ వైకాపా సమన్వయ కర్త తలారి రంగయ్య, మాజి మంత్రి అనంతపురం జిల్లా పార్టమెంట్ సమన్వయ కర్త శంకర నారాయణ పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసిపి ప్రజల్లోకి వెళ్ళేందుకు జోరు పెంచుతుంది. ఆదివారం వారు ఇరువురు స్థానిక నాయకులతో కలసి కంబదూరు మండల పరిధిలోని కర్తనపర్తి, కోత్తురు, డి.చెన్నెపల్లి, రాళ్లాంతపురం,రాళ్లపల్లి పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఆత్మీయసమావేశాలు నిర్వహిస్తు వైసిపి అధికారంతోకి వచ్చిన తరువాత ఏపి జరిగిన అభివృద్ధి పేదలకు అందుతున్న సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరిస్తు కరపత్రాలను పంపిణి చేశారు. గ్రామంలో పర్యటించిన తలారి రంగయ్య,శంకర నారాయణకు వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రి అడుగు జాడల్లో నడుస్తూ అనునాత్యం ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్న ఏకైకవ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేదల సంక్షేమానికి లక్షల,కోట్లు ఖర్చుపెట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామిలను 98 శాతం నిర్వేర్చిన మహోన్నత వ్యక్తి సీఎం జగనన అయితే గతంలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామిలను తుంగలో తోక్కిన వ్యక్తి చంద్రబాబు అని వారు అన్నారు. కావును ఏపి ప్రజలు చంద్రబాబును నమ్మేస్థితిలో లేరని తెలియజేశారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిని చేసుకోనేందుకు ప్రజలందరు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

పర్యటన చేస్తున్న దృశ్యం

నీటి సమస్యను పరిస్కరించిన సర్పంచ్

కంబదూరు,మార్చి 3,ప్రభాతవార్త:

నీటి సమస్యను పరిస్కరించిన దృశ్యం

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో హరిజర వాడలో గత 20 సంవత్సరాల క్రితం ప్రజా ఉపయోగ దృష్ట్య బోరు వేయించారు. అయితే ఆ బోరులో వస్తున్ననీరు కాలక్రమేణ భుగర్జజలాలు అడుగంటడంతో అగిపోయింది. ఎండకాలం ముంచుకోస్తున్న తరుణంలో ఆ కాలనీ వాసులకు నీటి సమస్య ఉండడంతో బోరుకు మోటర్ అమర్చి నీరు బయటకు తీసుకోని రావడానికి ఆ గ్రామసర్పంచ్ అసాది సంధ్యాహరినాథ్ సహకారంతో ఆగ్రామ యువకులు ప్రయత్నించడంతో సక్‌సస్ అయి నీరు బయటకు వచ్చేశాయి. దీంతో ఆ కాలనీ వాసులకు తీవ్రంగా ఉన్న నీటి సమస్య కోంత తోలగి పోయి ఉపశమనం కలిగినట్టయిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

పోలియో చుక్కలు వేసిన ఎంపి రంగయ్య

కంబదూరు,మార్చి 3,ప్రభాతవార్త:

పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కర్తనపర్తి, రాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని జిల్లా ఎంపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఆదివారం నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమంలో పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులతో వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్ల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని కుటుంబ సంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం మార్చి 03 ప్రభాతవార్త,

పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి

మండంలోని పిల్లలపల్లి గ్రామానికి చెందిన వైసీపి నాయకుడు కే.సంజీవరెడ్డి అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకొన్న మండల ఎంపిపి కభం చంద్రశేఖర్‌రెడ్డి, డీలర్ హనుమంతరెడ్డి, జిల్లా వైసీపి ప్రదానకార్యదర్శి కే ప్రకాష్‌రెడ్డి,ముదిగల్లు సత్యనారాయణరెడ్డి సంజీవరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎంపిపి కభం చంద్రశేఖర్‌రెడ్డి

బ్రహ్మసముద్రం మార్చి 03 ప్రభాతవార్త,

పోలియోచుక్కలు వేస్తున్న ఎంపిపి

మండలంలో 5 సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు కార్యక్రమం మండల వ్యాప్తంగా వైద్యసిబ్బంది నిర్వహించారు. మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ గోవిందప్ప చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల కేంద్రంలో జడ్‌సిటీసి ప్రభావతి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

చేనేతలకు తెలుగుదేశం పార్టీకి విడదీయరాని బంధం ఉంది...

రానున్న ఎన్నికల్లో పద్మశాలి చేనేతలు తెలుగుదేశం పార్టీకి గెలుపుకు తోర్పడాలి... కాలవ

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు...

రాయదుర్గం, మార్చి 03 ప్రభాతవార్త:

చేనేతలకు తెలుగుదేశం పార్టీకి విడదీ యరాని బంధం ఉంద ని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పద్మ శాలి చేనేతలు తెలుగుదేశం పార్టీకి తెలుపుకు తోర్పడాలని మాజీ మంత్రి, రాయదుర్గం తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మధ్యాహ్నం టిడిజి జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం అధ్యక్షతన పట్టణంలోని సీతారామాం జినేయ కళ్యాణమంటపంలో పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయదుర్గం గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి, విద్యుత్ లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎంతగానో కృషి చేశానని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేసేందుకు, పద్మశాలీయులను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తనకు మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణం ఎన్నో సంవత్సరాలుగా మున్సిపాలిటి పరిధిలో ఉందని కానీ పల్లెకు ఎక్కువా పట్టణానికి తక్కువలా ఉందన్నారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు రాయదుర్గంకు మూడు ఫ్లైఓవర్లు మంజూరు చేయించానని, నేషన్ హైవేతో అనుసందానం చేయిచామని, జీన్స్ పరిశ్రమ బ్రహ్మాండంగా ఉండేదని, ఇక్కడ తయారైయే ఫ్యాన్టు, షర్టులు వివిధ ప్రాంతాలకు అనువుగా అనుకూలం చేశామన్నారు. 2014లో రాయదుర్గం చుట్టు ప్రక్కల నుండి ఎక్కడాకి వెళ్లినా గతుకులు, గుంతల రోడ్లు ఉండి అద్వానంగా ఉండేవని, నేను వచ్చి ఈ ఐదు రోడ్లను వేయించడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల్లో రాయదుర్గంలో రోడ్లను వెడెల్పుచేసి రాయదుర్గం రూపురేఖలను మార్చి అందమైన రాయదుర్గం పట్టణంగా తీర్చిదిద్దడానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చామన్నారు. కాలువ శ్రీనివాసులుకంటే ముందు రాయదుర్గం ఎలా ఉందో కాలవ శ్రీనివాసులు వచ్చిన తర్వాత రాయదుర్గం ఎలా ఉంది అనే విధంగా రాయదుర్గంకు అభివృద్ధి చేశామన్నారు. రాయదుర్గంలో ఓల్టేజీ సమస్య తీర్చడానికి ఆరు నెలల్లోనే గతంలో రూ.2కోట్లు నిధులు తీసుకువచ్చి 28ట్రాన్‌ఫార్మర్లు పట్టణంలో అధనంగా ఏర్పాటు చేసి 20సంవత్సరాల పాటు రాయదుర్గంకు ఓల్టేజీ సమస్య లేకుండా చేశామన్నారు. మీరు వేసే ఓటు రాయదుర్గం తలరాతలను మార్చే ఓటని, ఎవరైనా రాయదుర్గంను బాగుచేస్తారో, ఎవరి చేతుల్లో రాయదుర్గం ప్రశాంతంగా ఉంటుందో, ఎవరి చేతుల్లో రాయదుర్గంలో లాఅండ్‌ఆడర్ కంట్రోల్‌లో ఉంటుందో వీటన్నింటిపై ప్రజలు గమనం చేసుకొని ఓట్లు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఏఏ కార్యక్రమాలు చేసుకోవాలో, ప్రభుత్వం నుండి ఏఏ పథకాలు ఉన్నాయో, ప్రభుత్వం నుండి ఎవరికి ఏరకంగా సహాయం చేయవచ్చు కలిగి ఉండాలని, అందరి ఆశీర్వాదంతో 50వేల మెజార్టీతో గెలుపొందుతానన్న నమ్మకంతో మీ రందరి అండదండలతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొరాళ్ల ధనార్జున, పద్మశాలి కుటుంబ సభ్యులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షి మహాశివరాత్రి ఉత్సవాలను అందరి సహకారంతో నిర్వహిద్దాం....

ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ఉత్సవాలు నిర్వహణ...

లేపాక్షి ఆలయ కమిటి ఛైర్మెన్ రమనందన్....

లేపాక్షి, మార్చి 03 ప్రభాతవార్త:

మహాశివరాత్రి కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం...

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దుర్గా, పాపనా శశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహా శివరాత్రి ఉత్సవాల ను అందరి సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహి ద్దామని లేపాక్షి ఆలయ కమిటి ఛైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయం ఆవరణలో మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యాటకులు ఆకర్షించే విధంగా లేపాక్షి మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహించడం జరుగు తుందన్నారు. గ్రామ పెద్దల సహకారంతో ఉత్సవాల నిర్వహణ ఏర్పాటును పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు పర్యటకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. లేపాక్షి ఉత్సవాల సందర్భంగా అన్నదానం, నీరు పంపిణీ కార్యక్రమం దాతల స్వచ్ఛందంగా ఎవరైనా నిర్వహించవచ్చన్నారు. ఇది మన పండుగ అన్న ధ్యాసతో అందరూ కలిసిమెలిసి శివరాత్రి ఉత్సవాల నిర్వహణ పనిచేద్దామన్నారు. అందరి సహకారంతోనే ఉత్సవాలను విజయవంతం చేద్దామని ఆయన పేర్కొన్నారు. 8వ తేదీ రాత్రి లేపాక్షి ప్రధాన రహదారిపై సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు ఉన్నతాధికారులు సహకారంతో రథోత్సవం రోజున కేరళ మంగళ వాయిద్యాలు నృత్య ప్రదర్శన జరుగుతుందన్నారు. పూలపల్లకి రోజున కీల గుర్రాలను నృత్య ప్రదర్శన జరుగుతుందన్నారు. వృద్దులు, వికలాంగులకు తూర్పు ద్వారం దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. పర్యాటకుల సహాయార్థం వందమంది వాలంటీర్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని రామానందన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మినరసింహ శర్మ, ఆలయ కమిటి సభ్యులు మధన్‌మోహన్, నాగరాజు, శివకుమార్, పురావస్తుశాఖ అధికారి రాము, దేవాదాయశాఖ గుమాస్తా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు...

గుమ్మఘట్ట, మార్చి 03 ప్రభాతవార్త:

పోలియో చుక్కలను వేస్తున్న దృశ్యం..

చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు చాలని సిహెచ్ఓ హేమలత పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని 75వీరాపురం గ్రామంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పల్స్‌పోలియో చుక్కలను చిన్నారులకువేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలు అంగవైకల్యానికి గురికాకుండా పోలియో చుక్కలను వేసి వేయించాలన్నారు. చిన్నారుల తల్లి దండ్రులు పల్స్‌పోలియో చుక్కలను తప్పనిసరిగా తమ పిల్లలకు వేయిం చాలని, చిన్నారుల భవిష్యత్తును బంగారు బాటచేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అసమర్థులకు ఓటు వేస్తే అది బూడిదలో పోసిన పన్నీరు... మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు...

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ....

రాయదుర్గం రూరల్, మార్చి 03 ప్రభాతవార్త:

అసమర్థులకు ఓటు వేస్తే అది బూడిదలో పోసిన పన్నీరు అని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పల్లెపల్లిగ్రామంలో పాటిల్ వేణుగోపాల్‌రెడ్డి తనయుడు పాటిల్‌అజయ్‌కుమార్‌రెడ్డి ఆహ్వానం మేరకు విందుకు హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామంలో ఆంజినేయస్వామిని దర్శించుకొని అక్కడే ఏర్పాటుచేసినసభలో గ్రామప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాయదుర్గం నియోజకవర్గం వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన మెట్టు గోవిందరెడ్డి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి, ఏపిఐఐసి ఛైర్మెన్‌గా మూడుసంవత్సరాలుగా ఆయనచేసింది ఏమీలేదన్నారు. కెంచాన పల్లి దగ్గర పరిశ్రమలు చేస్తానని అలాగే డి.హీరేహాళ్ మండలంలో మురడి, జాజరకల్లు ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి పరిశ్రమలతో నింపుతానని చెప్పిన ఆయన చేసిందేమీ లేదని ఆయనకు ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరు అని చెత్తకుండిలో వేసినట్టే అని యద్దేవ చేశారు. ముందుగా పాటిల్ వేణుగోపాల్‌రెడినడ సహోదరుడు పాటిల్ సదాశివరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి కోసం ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మించాలని, పల్లేపల్లి నుండి రప్పం వెళ్లే రహదారి బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని, చౌడమ్మదేవి దేవాలయానికి సిసిరోడ్డు నిర్మించాలన్నారు. అనంతరం పాటిల్ అజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతన్నలు బాధపడుతున్నారని, బోరు బావిలో నీటి సామర్థ్యం తగ్గిందని, రైతన్నను ఆదుకోవాలంటే మల్లాపురం చెరువుకు కృష్ణ జలాలు మళ్లించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఈవిషయమై మాట్లాడిన మాజీమంత్రికాలవ గత ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు భైరవాణి తిప్ప డ్యాంకు కృష్ణా జలాలు మళ్లించాలనే ఉద్దేశంతో దాదాపు 960కోట్లు నిధులు మంజూరు చేయించి 18కిలోమీటర్ల మేరా పనులు చేశామని, ప్రభుత్వం మారి ఆ పని మధ్యలో ఆగిపోయిందని, ఆశీర్వదించి నన్ను అత్యధిక మెజార్టితో గెలిపించినట్లయితే మేము బిటిపికి తదనంతరం నీరు మళ్లిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సమస్యలు తమకేమీ పెద్దవి కాదని ఆ హామీలన్నీ నెరవేరుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్లు ఎంఆర్‌ఎఫ్ హనుమంతు, హనుమంతరెడ్డి, గ్రామ పెద్దలు సోమశేఖర్‌రెడ్డి, వాసురెడ్డి, అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఈరన్న, శ్రీనివాస్‌రెడ్డి, రఘు, మాజీ సర్పంచ్ శివన్న, ఆనంద్‌రెడ్డి, మురళి, గంగాధర, తెలుగుదేశం పార్టీ నాయకులు, మల్లాపురం వాల్మీకి సిద్దప్ప, జోగప్ప, మేస్త్రీ సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

96టెట్రా ప్యాకేట్ల కర్ణాటక మద్యం స్వాదీనం...

డి.హీరేహాళ్, మార్చి 03 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కల్యం గ్రామ సమీపాన ఉన్న చెక్‌పోస్టు వద్ద కర్ణాటక నుండి ఆంధ్రకు కర్ణాటక మద్యంను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఆదివారం కల్యం గ్రామ సమీపాన ఉన్న చెక్‌పోస్టు వద్ద రాయదుర్గం మండల ఆర్‌బి వంక గొల్లల దొడ్డి గ్రామానికి చెందిన నాగన్న అనే వ్యక్తి కర్ణాటక నుండి 96(90ఎంఎల్) టెట్రా ప్యాకెట్లను ఆంధ్రకు తరలిస్తుంగా అతనిపై దాడిచేసి మద్యంను స్వాదీనం చేసుకొని అతనిపై కేసునమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా కర్ణాటక మద్యం తరలిస్తే అలాంటి వారిని ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

కర్ణాటక మద్యం స్వాదీనం...

రాయదుర్గం, మార్చి 03 ప్రభాతవార్త:

పట్టణంలోని నారా చంద్రబాబునాయుడు కాలనీలో రాంపురం రమేష్ అనే వ్యక్తి కర్ణాటక మద్యంను విక్రయిస్తున్నాడన్న సమాచారం రావడంతో వెంటనే అతనిపై దాడిచేసి 30(90ఎంఎల్) కర్ణాటక మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్‌ఆఫ్ పోలిస్ ఎం.శ్రీనివాసులు పేర్కొన్నారు. కర్ణాటక మద్యంను విక్రయిస్తున్నాడన్న సమాచారం రావడంతో ఆ కాలనీలో దాడులు నిర్వహించామని, మద్యంను స్వాదీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా కర్ణాటక మద్యం విక్రయించినా, తరలించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు.

విజయవంతంగా పల్స్ పోలియో...

డి.హీరేహాళ్, మార్చి 03 ప్రభాతవార్త:

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జడ్పిటిసి హసీనాబాను

పోలియో చుక్కలు వేస్తున్న వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి

చిన్నారుల జీవితా నికి రెండు చుక్కలం టూ వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన పరిచర్య కార్యక్రమం లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిన్నారులకు పోలి యో చుక్కలు వేశారు. ఆదివారం డి.హీరేహాళ్ మండలంలోని రెండు పిహెచ్‌సిల పరిధిలో వైద్యాధికారులు శ్రావణ్‌కుమార్, నాజనీన్, జస్వంత్‌ల ఆధ్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. డి.హీరేహాళ్ పిహెచ్‌సి పరిధిలో 2991మంది చిన్నారులు ఉండగా 2935మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నాగలాపురం పిహెచ్‌సి పరిధిలో 2586మంది చిన్నారులు ఉండగా 2491మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డి.హీరేహాళ్ పిహెచ్‌సి పరిధిలో మండల కేంద్రంలోని పల్స్‌పోలియో కార్యక్రమంలో జడ్పిటిసి హసీనాబాను, సర్పంచ్ లక్ష్మి పాల్గొనగా నాగలాపురం పిహెచ్‌సి పరిధిలోని గొడిశెలపల్లి సబ్ సెంటర్లో జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమంలో జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, ఆపార్టీ స్టేడియం కమిటి సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్ రాళ్ల రామలక్ష్మి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈఓ రాజశేఖర్, సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదలైన వేసవి తాగునీటి కష్టాలు...

ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి...

పట్టించుకునే నాథుడే కరువయ్యారంటూ ప్రజల ఆవేదన....

కణేకల్లు, మార్చి 03 ప్రభాతవార్త:

నీటి కోసం క్యూలో ఉంచిన తోపుడు బండ్లు

ఎండాకాలం వచ్చిందంటేనే త్రాగు నీటికి సమస్య తీర్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు నానా తంటా పడుతుంటారు. కానీ సమస్య రాకముందే ఎండాకాలం తాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు అటు అధికారులు గానీ, ఇటు ప్రజా ప్రతినిధులు కానీ ఏమాత్రం ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోకపోవడం వల్లనే మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తాగునీటి సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎర్రగుంట గ్రామంలో మరియు పూలచెర్లలో త్రాగునీటి కోసం ప్రజలు నానా కష్టాలు పడుతూ కిలోమీటర్ల దూరంలో ఉన్న పంపు సెట్లను ఆశ్రయించి తోపుడు బండ్లపై నీరుతెచ్చుకొని కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. గ్రామీణప్రాంత ప్రజలు గత ఐదు రోజుల నుండి యర్రగుంట గ్రామంలో తాగునీటిసమస్య మొదలైంది. ఎండాకాలం మొదటిదశలోనే ఇంత ఇబ్బందులు ఉంటే ఎండాకాలం పోను పోను ఎలాంటి ఇబ్బందులు పడాల్సి వస్తుందో అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారు. ఈ విషయంపై స్థానిక పంచాయితీ సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదంటూ మండిపడుతున్నారు. కణేకల్లు మేజర్ పంచాయితీలో కూడా మోటారు చెడిపోయిదంటే చాలు నాలుగైదు రోజుల పాటు ఆ కాలనీలకు నీళ్లు బంద్ కావడం సరా మామూలు అయింది. మేజర్‌పంచాయితీలోకూడా అదనంగామోటర్‌లేకపోవడంఅధికారులు నిర్లక్ష్యంగానే ప్రజలుబావిస్తున్నారు. గ్రామంలో ఎక్కడ నీటికొళాయిలు అందుబాటులోఉంటే అక్కడికి వెళ్లి తోపుడుబండి సహాయంతో దాహార్థిని తీర్చుకోవాల్సిన పరిస్థి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. స్థాయి అధికారులు గ్రామంలో పర్యవేక్షణ చేసి నీటి కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి హాజరైన మంత్రి పెద్దిరెడ్డి

- నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండండి - మరోసా కదిరిలో వైసిపి జెండా ఎగురవేయాలి - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వైఎస్సార్ ఆసర చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

తనకల్లు, మార్చి 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆదివారం జరిగిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరవ్వడం జరిగింది. మంత్రి పెద్దిరెడ్డి అన్నమయ్య జిల్లా నుండి సత్యసాయి జిల్లాలోకి రాగానే వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై అక్కడి నుండి బైక్ ర్యాలీగా వెళ్ళి కనసానువారి పల్లికి చెందిన ఎంజిరెడ్డి నిర్మించిన ధనకొండ గంగమ్మ తల్లిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మరల కొక్కంటి క్రాస్‌లో పోలియో చుక్కలు పిల్లలకు వేసి మరల మండ్లిపల్లి, మిట్టపైన బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి ఎవరంటే జగన్‌మోహన్‌రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క సంక్షేమాన్ని ప్రజలకు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. చంద్రబాబునాయుడు ఎన్నో అబద్దాలు చెప్పి అక్కా, చెల్లెమ్మలకు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన మాట తప్పాడరన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదు సంవత్సరాల కాలంలో అక్క, చెల్లెమ్మలకు ఇచ్చిన మాటలన్నీ ప్రతి ఒక్కటి నెరవేర్చుకున్నాడు, విద్యా దీవేన, అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ 5లక్షల నుండి 20 లక్షల వరకు పెంచారన్నారు. గ్రామాలలో విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా తాత, అవ్వలకు పెన్షన్‌లు తెల్లవారుజామున 6 గంటలకే తలుపుతట్టి మరీ పెన్షన్‌లు అందజేస్తున్నారన్నారు. అంతేకాకుండా వాలంటీర్ వ్యవస్థ ప్రతి ఒక్కరికి ఎంతో తోడ్పడుతున్నారన్నారు. అందువలన వచ్చే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మక్బుల్ అహ్మద్‌ను ఎమ్మెల్యేను చేసి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను పార్లమెంట్‌కు పంపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కదిరినియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ మిమ్మల్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అక్క, చెల్లెమ్మలకు ఇచ్చిన మమాట నిలుపుకున్నారనీ, ఇకను అక్క చెల్లెమ్మలకు రుణమాఫీ కూడా చేసేకి ఆలోచిస్తున్నారని, రైతు రుణ

03ATP03_03ATP03.qxd 03-03-2024 PM 11:46 Page 1

భవిష్యత్తు టిడిపిదే - చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ద్వారనే అభివృద్ధి సాధ్యం

- కార్యకర్తల సమావేశంలో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి

పామిడి, మార్చి 03 ప్రభాతవార్త

రాష్ట్రంలో అరాచక పాలనను కొనసాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని భవిష్యత్తు టిడిదే అని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పదవిని అధిరోహిస్తారని తెలుగుదేశంపార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్.లక్ష్మి నారాయణరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పట్టణంలోని తన స్వగృహం నందు ఆదివారం జరిగిన యూనిట్, పోలింగ్‌బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో తెలుగుదేశంపార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్-6 పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆపార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్. లక్ష్మినారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. మహిళలకు మహాశక్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడబిడ్డ నిధి కింద రూ. 1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యనభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియజేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచినీటి పథకం ద్వార ప్రతిఇం టికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందజేయాలని నిర్ణయిస్తూ చంద్ర బాబునా యుడు అన్నివర్గాల భవిష్యత్తుకు గ్యారెంటీని ఇస్తున్నార న్నారు. మహాశక్తి, యువగళం, అన్న దాత, బిసిలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచి నీరు, పూర్ టూ రిచ్ వంటి సూపర్-6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. జనసేనపార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ మాట్లాడుతూ వైసీపీ జిమ్మికులు ఇక సాగవని ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఇరు పార్టీల శ్రేణులు సమన్వయంతో ముందుకెళ్తే భవిష్యత్తు జనసేనపార్టీ టిడిపిదే అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, నాయకులు గౌస్‌ఫీర, గాధిలింగగౌడ్, మహ బూబ్ బాషా, బోయ శివ, మోహన్, పట్రా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి

పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

పామిడి, మార్చి 03 ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యమని ప్రభుత్వ ఆయూస్ సీనియర్ వైద్యాధికారి, పామిడి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ వాసవీ కళ్యాణ మండపం నందు ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగు ళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ కంటిచూపు బాగుంటేనే అందరూ వారి వారి పనులను విజయవంతంగా చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమేనని అన్నారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్ర మాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తు న్నామని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుంటూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగస్వాముల కావాలని కోరారు. శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ వనిత, డాక్టర్ ఫరూక్ మాట్లా డుతూ మానవ జీవిత గమ్యానికి కంటిచూపే మార్గాన్ని చూపిస్తుందని అందు వల్ల కళ్ళను నిర్ల్క్ష్యం చేయకుండా ప్రతిఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు కంటి చూపు మందగించిన 132 వారికి పరీక్షించి అందులో 95 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలతో శ్రీ వాసవీ కళ్యా ణ మండపం కిటకిట లాడగా లయన్స్‌క్లబ్, శంకర కంటి ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత కంటి మెగా వైద్యశిభి రానికి విశేష స్పందన లభించింది. అనంతపురం ఇ స్కాన్ టెంపుల్ అధినేత దామోదర్ ప్రభు కంటి పరీక్షలను చేయించు కోవటానికి వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్య క్రమంలో లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రావు, ప్రచార కార్యదర్శి రోషన్‌జమీర్, కోశాధికారి షేక్షావళి, డైరెక్టర్లు పట్రా శ్రీనివాసులు, సుహాన్‌కుమార్, సురేష్‌కుమార్, షేక్షావళి, గంగాశేఖర్, కిరణ్, శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివకుమార్, శంకర కంటి, లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిని పరీక్షిస్తున్న కంటి వైద్య నిపుణులు

ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదువుకోండి

- ఎస్సీ హాస్టల్స్ పదో తరగతి విద్యార్థులకు జేడీ సూచన

అనంతపురం న్యూటౌన్, మార్చి 3 ప్రభాతవార్త

నగరంలోని ఎస్సీ నెం4 హాస్టల్లో ఆదివారం అనంతపురంలోని నాలుగు ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లోని పదో తరగతి విద్యార్థులకు (ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు) శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ జేడీ మదుసూధన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...ఈనెల 18వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని, అందువలన సమయాన్ని వృథా చేయకుండా, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదువుకోవాలని సూచించారు. కడుపు నిండా అన్నం తినాలని, 7 లేదా 8 గంటలు నిద్ర పోవాలన్నారు. జీవితంలో ముందుకెళ్లడానికి పదో తరగతి మొదటి మెట్టన్నారు. పదో తరగతి పరీక్షల్లో మేము మంచి మార్కులతో పాస్ కావాలనే తపన నిత్యం మీలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. మీ తల్లిదండ్రులు ఏ నమ్మకంతో చదివిస్తున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువుకోవాల న్నా రు. మా హాస్టల్లోని పదో తరగతి విద్యార్థులు పాస్ కావాలనే తపన వార్డెన లో కూడా ఉండాలన్నారు. ఇలా విద్యార్థుల్లోనూ, వార్డెన్లలో తపన ఉంటే ఖచ్చితంగా పాస్ అవుతారన్నారు. పరీక్షలకు ఇక రెండు వారాలు మాత్రమే సమయం ఉందని, అందువలన సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలన్నా రు. పదో తరగతి విద్యార్థులు మీ లో మీకు ఏమైనా సందేహాలు ఉంటే మరొకరికి తెలియ జేసి తెలుసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు అంతా మంచి మార్కులతో పాస్ కావాలని జేడీ ఆకాక్షించారు. మిగతా డివిజన్ కేంద్రాల్లోని హాస్టల్స్ పదో తరగతి విద్యార్థులకు కూడా శిక్షణా తరగతులు నిర్వహించాలని, దూర ప్రాంతాల్లోని హాస్టల్స్‌లో అక్కడే శిక్షణా తరగతులు నిర్వహించాలని ఏఎస్‌డ బ్ల్యూవోలను జేడీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, వార్డెన్లు లక్ష్మినారాయణ, శారద, అనిత, నాగార్జునరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జేడీ మదుసూధన్‌రావు

కుళాయి మరమ్మతులు చేయించాలంటే డబ్బు ఇవ్వాల్సిందే

ప్రజలను డిమాండ్ చేసిన అధికార పార్టీ ఎంపిటిసి నారాయణమ్మ - ఎంపిటిసి సభ్యురాలి తీరుపై ప్రజలు నిలదీత, డబ్బు వసూలుకు పంచాయితీకి ఎటువంటి సంబందం లేదు - గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,మార్చి03ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో పరిధీలోని పంతుల కాలనీ,చంద్రబాబు కొట్టాల ప్రాంతాల్లో ఆ పంచాయితీకి చెందిన ఎంపిటిసి నారాయణమ్మ ఆమె కుమారుడు లక్ష్మినారాయణ డ్రైనేజీ కాలువలు ఉన్న చోటే మల్లి కాలువలు వేస్తున్న ప్రజలు మాత్రం ఏమి మాట్లాడలేదు డ్రైనేజీ కాలువలు నిర్మాణ పనులు చేపడుతున్న సమయంలో పాత కుళాయి పైపులు దెబ్బతినడంతో వాటీని మరమ్మతులు చేయించాలని స్థానిక ప్రజలు ఎంపిటిసి,ఆమె కుమారుడుని ఆడగడంతో వారు కుళాయి మరమ్మతులు చేయించాలంటే ఒక్కొక్క ఇంటీ వారు రూ.1500 వందలు ఇవ్వలని కోరుతూ ప్రజల నుంచి వసూలు చేస్తుండంతో కొంత మంది స్థానిక ప్రజలు మేము ఎందుకు డబ్బులు ఇవ్వాలి మీరు డ్రైనేజీ కాలువ వేసే సమయంలో కుళాయి పైపులు దెబ్బతిననడం జరగాయని కావున వాటీని మీరే మరమ్మతులు చేయించాలని నిలదీయడంతో మేము ఎందుకు మరమ్మతులు చేయిస్తాం వాటీని మీరే చేయించుకోవాలి లేకపోతే మేము చేయించాలంటే మీరు ఇంటీ ంటీకి తప్పకుండా రూ.1500 ఇస్తేనే మరమ్మతులు చేయిస్తామని ప్రజలకు తెలియజేయడంతో వారు అగ్రహించి అసలు డ్రైనేజీ కాలువలు బాగాఉన్నచోట మీమ్మలని ఎవరు వేయమన్నారు మేము ఇక్కడ డ్రైనేజీ కాలువలు వేయమని అడిగామ అని ఎంపి టిసి,ఆమె కుమారుడుని స్థానిక ప్రజలు నిలదీశారు. ఎంపి టిసి నారాయణమ్మ,ఆమె కుమారుడు లక్ష్మినారాయణ ఇంటీంటికి రూ. 1500 వసూలు చేయడానికి పంచాయితీకి ఎటువంటీ సంబందంలేదని డ్రైనేజీ కాలువ ఏర్పా టు చేస్తున్న సమయంలో అక్కడ కుళాయి పైపులు దెబ్బతిన్నాయని మా దృష్టికి రావడంతో వెంటనే మేము పైపులు పంపడం జరిగిందని కావున ఎంపిటిసి,ఆమె కుమారుడు ఇంటీంటికి వసూలు చేసిన డబ్బుకు పంచాయితీకి ఎటువంటీ సంబందం లేదని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయకులు తెలిపారు.

ఎంపిటిసి నారాయణమ్మను నీలదీస్తున్న ప్రజలు

ఆర్ధికశాఖ మంత్రిని కలిసిన వైఎస్ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపకులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 3 ప్రభాతవార్త

వైఎస్ఆర్ టీచర్ ఫేడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధికారి ప్రతినిధి కుమ్మర ఓబుళపతి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అస్రఫ్ అలీ ఆదివారం బేతంచేర్లలోని ఏపి రాష్ట్ర ఆర్ధిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సి, ఫిట్‌మెంట్ ప్రకటించాలన్నారు. కరువు భత్యం బకాయిలు విడుదల చేయాలని, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లులను, పిఎఫ్ లోన్స్ అమౌంట్‌లను విడుదల చేయాలని మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధికారి ప్రతినిధి కె.ఓబుళపతి

నండుజీవితానికి రెండుచుక్కలు..జడ్పి సీఈవో,ఎంపీపీ,సర్పంచు

బుక్కరాయసముద్రం, మార్చి 3 ప్రభాతవార్త

నిండుజీవితానికి రెండు పోలియోచుక్కలని జడ్పి సీఈవో వైఖోమ్‌ని దియదేవి,ఎంపీపీ సునీత, సర్పంచు పార్వతి అన్నారు. ఆదివారం బుక్కరాయస ముద్రం మండలో ఏఎ్పటుచేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నా రులకు పోలియో చుక్కలువేశారు.ఈ సందర్భంగ జడ్పి సీఈవో వైఖోమ్ నిది యదేవి మండలంలోని చెదుళ్ళ గ్రామంలో చిన్నారులకు పోలియోచు క్కలు వేశారు,ఎంపీపీ సునీత మండలకేంద్రంలోని ఎంపీపీ సూల్కదగ్గర ఎంపీపీ సునీత,ఆర్‌టీసీ బస్టాండ్‌వద్ద సర్పంచు పార్వతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యలు మనేరికొండమ్మ పోలియో చుక్కలువే శారు. బుక్కరాయ సముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిదిలోని 5 సంవత్సరంలోని పిల్లలు 4213 మందికిగాను 4176 మందికి పోలియోచు క్కలు వేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో వైద్యసిబ్బందితోపాటు అంగన్వాడి సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

పోలియోచుక్కలు వేస్తున్న జడ్పిసీఈవో

నంద్యాలకు వెళ్లి పింఛను అందజేసిన వాలంటీర్ దాసరి నరేంద్ర

అనంతపురం, మార్చి 03 ప్రభాతవార్త

అనారోగ్య రీత్యా నడవలేని స్థితిలో వుంటూ తన బాగోగులు చూసుకోవడానికి ఇక్కడ ఎవరూ లేకపోవడంతో తన బంధువులు నంద్యాలలో వుండగా అక్కడ చికిత్స చేయించుకుని అక్కడే ఆశ్రయం పొందుతున్న ఓ వృద్ధ రా లికి వాలంటీర్ తన స్వంత బస్ చార్జీలు పెట్టుకుని అనంతపురం నుంచి నంద్యాలకు వెళ్లి పించను అందజేసి వాలంటీర్ తన మానవత్వాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే నగరంలోని 2వ సచివాలయం పరిధిలో వున్న ఎం.జి.కాలనీ (ఎర్రనేల కొట్టాలు)లో గిరిజా కళ్యాణి అనే వృద్ధురాలు ఒంటరిగా వుండేది. ఆమెకు ఆరోగ్యం బాగలేక నడ వలేని స్థితిలో వుండడం వల్ల తమ సమీప బంధువులు నంద్యాలలో వుం డగా అక్కడికి వెళ్లి, ఆరోగ్యం చూపించుకుంటూ ఆశ్రయం పొందు తుంది. ఈ విషయాన్ని ప్రతి నెలా పింఛను పంపిణీ చేసే సి14 క్లస్టరుకు వాలం టీర్‌గా పనిచేస్తున్న దాసరి నరేంద్రకు చుట్టుపక్కన ఇళ్లలో ఆ వృద్ధురాలి గురి ంచి విచారించగా ఆమె నంద్యాలలో వుందని ఆరోగ్యం సరిగ్గాలేకుంటే బంధు వుల ఇంటికి వెళ్లిందని చెప్పారు. దీంతో స్పందించిన వాలంటీర్ నం ద్యాలకు వెళ్లి నడవలేని స్థితిలో వున్న ఆవృద్ధురాలికి పింఛను అందజేసి తన మానవ త్వాన్ని చాటుకోవడంతో ఎర్రనేల కొట్టాల ప్రజలు ప్రశంసలు తెలియజేశారు.

నంద్యాలలో వుంటున్న వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న వాలంటీర్

పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత

పామిడి, మార్చి 03 ప్రభాతవార్త

పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ళలోపు వయస్సు ఉన్నటువంటి చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయిస్తూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించటం బాధ్యతగా చేపట్టాలని వైసీపీ నాయకులు రఘువీర్‌రావు పిలుపునిచ్చారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ ఆదివారం వైసీపీ నాయకులు రఘువీర్‌రావు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి శ్రీరామరక్ష అన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దామన్నారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఫల్స్‌పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేయిస్తూ పోలియో మహమ్మారి నుండి కాపాడాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈకార్యక్రమంలో ఎద్దుపల్లి పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలను వేస్తున్న వైసీపీ నాయకులు రఘువీర్‌రావు.

మహిళా పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ గెలిపిద్దాం...

- వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

నల్లచెరువు, మార్చి 3, ప్రభాతవార్త:

మహిళా సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి రెండవసారి గెలిపించుకోని రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని రీజినల్ కోఆర్డినేటర్, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కదిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలతో నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పర్యటించిన ఆయన లబ్దిదారులకు వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికివరకు రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం పాటుపడిన ఏకైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, వైఎస్సార్ ఆసరా పేరుతో రాష్ట్రంలోని ప్రతి ఒక్క చెల్లెమ్మలకు రుణభారం తగ్గించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చిన జగనన్న ఇంటి పట్టాలతో పాటు వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత,అమ్మఒడి, విద్యా దీవెన, వసతీ దీవెన వంటి పథకాలన్నీ వారి ఖాతాలలోనే జమచేయడం జరుగుతోందని. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మో హ న్‌రెడ్డికే దక్కుతుందని, అబద్ధపు హామీలు ఇచ్చి మాట తప్పడమే కాక మేనిఫెస్టోను ఆన్‌లైన్‌లో డిలెట్ చేసిన మోసకారి చంద్రబాబు అని అన్నారు. ద్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చంద్ర బాబు చేసిన మోసం వలనే వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ పథకాలను జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కులం, మతం చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, మీకు మంచి జరిగితేనే నాకు ఓటు వేయండి అని అడిగిన దమ్మున్న నాయకులు మన రాష్ట్ర ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పి చైరె ర్మన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర సితఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మాజీ కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్‌ండి ఇస్మాయిల్, వైసిపి నాయకులు బత్తల వెంకటరమణ, బత్తల హరిప్రసాద్, జెడ్పిటిసి అనిత విశ్వనాథరెడ్డి, మండల కన్వీనర్ హైదర్‌వలి, పాలయేకరి డైరెక్టర్ దశరథరామయ్యనాయుడు, సర్పంచ్ పంచరత్నమ్మ, యూసుఫ్, రమణారెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, టెంపుల్ చైర్మెన్ రమణారెడ్డి, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, సద్దపల్లి సుమియా, మాధవి లత, జొన్న సుజాత, సర్పంచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, హైటెక్ రమణ, మాజీ సర్పంచ్ రవి కుమార్‌రెడ్డి, రామ్‌కిషోర్‌రెడ్డి, వాల్మీకి అంజి, నజీర్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డికి క్రేన్ సహాయంతో గజమాలత స్వాగతం పలుకుతున్న మండల వైసిపి నాయకులు

వైఎస్సార్ ఆసరా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్

మాట్లాడుతున్న హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ

సమాజాన్ని ప్రతిబింబించేదే సాహిత్యం - నగ్నముని

అనంతపురం, మార్చి 03 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా రచయితల సంఘం, స్పందన అనంత కవుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో6 జిల్లా కేంద్ర గ్రంథాలయం సమావేశ మందిరంలో నిన్న జరిగిన మువ్వా శ్రీనివాసరావు వవితాంతరంగ విశ్లేషణల సంపుటి అనితరుడు పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖ దిగంబర కవి నగ్నముని సమాజాన్ని ప్రతిబింబించేదే ఉత్తమ సాహిత్యం అని అభిప్రాయపడ్డారు. సభకు అధ్యక్షత వహించిన దాజశాంతి నారాయణ కమ్యూనిష్టు పార్టీ భూమి కగా ఎదిగి వచ్చిన మువ్వా శ్రీనివాసరావు ఖమ్మంకు చెకందిన అనితరమైన కవి అని కొనియాడారు. కవిని సమాజమే నిర్మించు కుంటుందని, ప్రపం చాన్ని హృదయంలోకి ముంచి రంగులద్దిన సృజనాత్మకతే మువ్వా శ్రీనివా సరావు కవిత్వమని, ప్రేక్షకుల దగ్గరికి సాహిత్యాన్ని తీసుకెళ్ళిన సాహసి మువ్వా శ్రీనివాసరావు అన్ని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత మరో ముఖ్య అతిథి బండి నారాయణస్వామి తెలియజేశారు. మానవ అం తస్సంఘర్షణను ఒక అద్దాల సంచిగా మలచిన శ్రీనివాసరావు కవిత్వంపై 366 మంది విమర్శకులు రాసిన వ్యాస సంపుటి అనితరుడు ఒక బృత్తర వ్యాస సంపుటి అనిఇ క ర్నూలుకుచెందిన విశిష్ట అతిథి వేణుగోపాల్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అనితరుడు పుస్తకాన్ని చదవడం అంటే కవి మువ్వా శ్రీని వాస్‌ను లోతుగా అధ్యయనం చేసినట్లేనని సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జాబిలి జయచంద్ర తెలియచేశారు. మరో విశిష్ట అతిథిగా పాల్గొన్న తూముచర్ల రాజారామ్ మాట్లాడుతూ కాలుస్తున్నప్పుడు కాగితం కూడా కాళ్ళు, చేతులను కొట్టుకు ంటుంది. అని రాయగలిగిన విశిష్టమైన కవి అయిన ము వ్వా శ్రీని వాసరావు కవిత్వ కాంతకు తొడిగిన ఒక వజ్రపు హారము ' అని తరుడు' అన్నా రు. తన విత్వం మీద వచ్చిన 366 విమర్శ వ్యాసాలను ఒక సంపుటిగా తెచ్చుకున్న మువ్వా శ్రీని వాస రావు నిజంగా అని తరుడైన కవి అని వక్తలు సిద్ధగిరి శ్రీని వాస్. కె.లక్ష్మి నారా యణ కవికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పుస్తకాన్ని అధ్యయనం చేస్తే యువ కవులకు విజ్ఞానం వికసిస్తుందని ఆత్మీయ అతిథి జి.ర.స ం అధ్యక్షుడు జెన్నే ఆనంద్ సూచించారు. నేను రాయాల్సిన వాక్యమే నన్ను వెతుక్కుంటూ వస్తుందని ధీమాగా చెప్పుకున్న మువ్వా శ్రీనివాసరావు బృహత్ వ్యాస సంపు టిని విశ్లేషించడం అంటే సముద్రం ముందు బృందగానం చేసినట్లు వుంటుందన్నారు. ఈ సభలో సాహితీ వేత్తలు జెట్టి జైరాం, ఉప్పరపాటి వెంకటేశులు, గోవిం దరాజులు, గుడిపల్లి విద్యావతి, గోసల నారాయణ సా్వమి, వన్నప్ప, చెగువేర హరి, వలస రమేష్, శీర్పి చంద్రశేఖర్ పలువురు యువ కవులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

రెండు చోట్ల దాడులు..ఇద్దరికి తీవ్రగాయాలు

యాడికి(తాడిపత్రి), మార్చి3, ప్రభాతవార్తః యాడికి మండల పరిధిలోని బోగాలకట్ట, వీరన్నపల్లి గ్రామాల్లో ఆదివారం జరిగిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. బోగాలకట్టలో బాబయ్య అనే వ్యక్తి తాగి తమ ఇంటిలోని మహిళపై అసభ్యంగా ప్రవర్తించాడనే కారణంగా పైపులతో దాడిచేసి తీవ్రంగా గాయపరచారని బాధితుని కుటు ంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడిన బాబయ్యను తాడిపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ కార్పోరేట్ ఆసుపత్రికి తరలిచి చికిత్స చేయిస్తున్నారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని వీరన్నపల్లిలో గొర్రెలు పోషించుకుంటున్న నాగరాజు అనే వ్యక్తికి భోజనం అందించడానికి బంధువైన లక్ష్మిదేవి వెళుతుండగా మా స్థలంలోకి ఎందుకు వచ్చావంటూ నాగరాజు వదిన ఓబుళమ్మ, వదిన కొడుకు అశోక్‌లు కలసి లక్ష్మిదేవిపై దాడికి దిగారు. తన తల్లిని కొడుతుండటం చూ సిన లక్ష్మిదేవి కొడుకు గణేష్ అడ్డుపోవడంతో అతనిని తీవ్రంగా గాయ పరిచారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చికిత్సకోసం గణేష్‌ను తాడిపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపు రానికి తర లించారు. ఈ రెండు ఘటనలపై పోలీసులు విచారణ చేపట్టారు.

బోగాలకట్ట దాడిలో తీవ్రంగా గాయపడిన బాబయ్య

వీరన్నపల్లిలో జరిగిన దాడిలో గాయపడ్డ గణేష్

పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- అక్కంపల్లి సర్పంచ్ మల్లెల పుష్పావతి లింగమయ్య

అనంతపురం రూరల్, మార్చి03ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీలోని పిల్లలకు పోల

నేడే పెనుకొండకు చంద్రబాబు రాక

- సభ విజయవంతానికి భారీ సన్నాహాలు - ఏర్పాట్లు పర్యవేక్షించిన టిడిపి నేతలు
- గంపెడు ఆశలతో టికెట్లు ఆశించే అభ్యర్థులు

సభా స్థలిలో ఏర్పాట్లును పరిశీలిస్తున్న టిడిపి నేతలు

అనంతపురం, మార్చి 3 ప్రభాతవార్త బ్యూరో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలోని కియో కార్ల పరి శ్రమ సమీపంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న రా కదలిరా సభకు రా నున్నారు. చంద్రబాబు సభను విజ యవంతం చేసేందుకు శ్రీ సత్య సాయి జిల్లా లోని హిందూపు రం,పెను గొండ, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, మడకశిర, రాప్తాడు నియోజ వర్గాల టిడిపి నేతలు జనసమీకరణలో గట్టి ప్రయత్నం చేస్తున్నారు. వీరితో పాటు అనంతపురం జిల్లాకు సంబంధించిన నేతలు కూడా సభకు తరలి వెళను న్నారు. టికెట్లు ఆశించే అభ్యర్థులు చంద్రబాబును కలిసేందుకు ఆసక్తి చూపు తున్నారు. చంద్రబాబును కలిసి ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని కోరేందుకు టిడిపి నేతలు ప్రయత్నం చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా పెనుగొండ నియోజకవర్గ పరిధిలోని కియా వద్ద రేపు జరగబోయే రా కదలిరా సభ ఏర్పాట్లను ఆది వారం టిడిపి నేతలు మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీతమ్మ, ఉమ్మడి జిల్లాల టిడిపి ఎన్నికల పరిశీలకులు కోవెల మూడి రవీంద్ర(నాని) పెనుగొండ మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి, పెనుగొండ టిడిపి అభ్యర్థి సవితమ్మ, టిడిపి జిల్లా నేతలు శ్రీధర్‌చౌదరి, గడ్డం సుబ్రహ్మ ణ్యం తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. చంద్రబాబు పర్యటన సందర్భ ంగా వేదిక ఏర్పాట్లు, వివిపిల వాహనాల పార్కింగ్, మీడియాకు ప్రత్యేక సిట్టింగ్, కళాకారుల ప్రత్యేక వేదిక, మహిళలకు ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లుపై అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలతో వారు చర్చించారు. కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేదిక నిర్వా హకులకు సూచించారు. మాజీ మంత్రులు డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీత, టిడిపి ఎన్నికల ఉమ్మడి జిల్లాల పరిశీలకులు కోవెల మూడి రవీంద్ర మాట్లా డుతూ.... టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర ్‌బాబు నాయుడు చేపట్టిన రా కదిలిరా సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసు కుని విజయవంతం చేస్తామన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కని వినీ ఎరుగని రీతిలో చంద్రబాబు సభకు భారీగా జనం తరిలివస్తారన్నారు. అం దుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా వాహనాల పార్కింగ్ కోసం మీడియా ప్రతినిధులకు, మహిళలకు ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాటు చేసి అత్యంత ఘనంగా చేపట్టినట్లు తెలిపారు. జగన్‌కు దిమ్మతిరి గేలా చంద్రబాబు సభ ఉంటుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చేలా ప్రజల నుంచి సంకేతాలు ఉన్నాయని, ఎక్కడ చూసి నా టిడిపికి జనం బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వైసిపి పాలనకు ప్రజల కు బాగా విసిగిపోయారని, సైకోను ఇంటికి పంపేందుకు ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. సత్యసాయి, అనంత ఉమ్మడి జిల్లాల్లో 14 సీట్లు టిడిపి కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు. టిడిపికి కంచుకో టగా ఉన్న ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లో అన్ని సీట్లు విజయం సాధించి చంద్రన్నకు కానుకగా ఇస్తామన్నారు. వైసిపిలో అభద్రతా భావం బాగా పెరు గుతోందన్నారు. అందుకు వైసిపి ఎమ్మెల్యేలు ఎక్కువ సంఖ్యలో టిడిపి వైపు వచ్చేందుకు సిద్ధం అయ్యారు. అయితే మా నాయకుడు చంద్రబాబు నా యుడు గేట్లు మూయడంతో కొంత మంది ఆలోచనలో పడ్డారు. ఎవరు ఎన్ని చెప్పినా టిడిపి విజయదుందుబి మోగించడం ఖాయం అన్నారు.

ప్రజా క్షేత్రంలో గెలవలేకే బెదిరింపులు పాల్పడుతున్న ప్రకాష్‌రెడ్డి

- బలవంతంగా వేసే కండువాలు ఎక్కువ రోజులు ఉండవు
- మండిపడ్డ మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం ప్రభాతవార్త బ్యూరో, మార్చి 3, ప్రభాతవార్త : రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజా క్షేత్రంలో గెలవ లేక టిడిపి నాయకులను, కార్యకర్త లను భయభ్రాంతులకు గురిచేస్తు న్నారి మాజీ మంత్రి పరిటాల సునీ త పేర్కొన్నారు. ఆదివారం రాప్తా డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిటాల సునీత మా ట్లాడుతూ... రాప్తాడు ఎమ్మెల్యే తో పుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులు కొం దరు టిడిపి కార్యకర్తలు, నాయ కులను బలవంతంగా వైసిపి పార్టీ లోకి చేర్చుకోవడాన్ని ఆమె మం డిపడ్డారు. సమస్య లు సృష్టించి భూ వివాదాలను, ఆస్తి తగాదాలను అడ్డంపెట్టుకుని బెదిరించి బలవంతంగా వేస్తే ఆ కండవాలు ఎక్కువ రోజులు ఉండవన్న సంగతి తోపుదుర్తి గుర్తించాలన్నారు. తూముచర్ల సర్పంచ్ బంగి మల్లేష్‌ను బెదిరంచి వైసిపిలో చేరిన 24 గంటల్లోనే తిరిగి టిడిపి గూటికి వచ్చాడన్నారు. ఇలాంటి బెదిరింపులకు బయపడే ప్రసక్తేలేదన్నారు. వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు సమయం దగ్గరలోని ఉందని అందుకు ప్రజలు కూడా సంసిద్ధంగా ఉన్నారన్న సంగతి ఎమ్మెల్యే గుర్తుంచుకుంటే మంచిదన్నారు. నాయకులకు, కార్యకర్తలకు పరిటాల కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆమె వెల్లడించారు. తోపుదుర్తి సోదరులు బలవంతపు పార్టీ మార్పిల్ల చేస్తే అందరిలో నవ్వులపాలు కాక తప్పదన్నారు.

వెనుక బడిన కళ్యాణదుర్గంలో అభివృద్ధిలో నా మార్కెంటో చూపిస్తా

- సాగు నీరు తీసుకువచ్చి రైతుల కళ్ళల్లో ఆనందం నింపుతా - టిడిపి అందరు నాయకులను కలుపుకెళతా
- అందరూ చంద్రబాబు సిఎం కావాలనుకుంటున్నారు - కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు వెల్లడి

అనంతపురం, మార్చి 03 ప్రభాతవార్త బ్యూరో

ఒక విజన్ వున్న నాయకుడిగా టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భారతదేశంలోనే గుర్తింపు వుంది. రాష్ట్రంలో ప్రస్తు త పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడు అయితేనే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాడని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి చంద్రబాబు నాయుడు సిఎం కావాలని ప్రజలు ఎక్కడ చూసినా కోరుకుంటున్నారని కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి, ప్రముఖ వ్యాపారవేత్త అమిలినేని సురేంద్రబాబు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం స్థానం నుంచి అత్యధిక మెజార్టీతో తాను గెలవడం ఖాయమని, వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎంఎల్‌ఏగా అన్ని విధాలా అభివృద్ధి చేసి నా మార్కెంటో చూపిస్తానని సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ప్రభాతవార్తకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ తనకు టిడిపి టిక్కెట్టు ఇచ్చినందుకు పార్టీ అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెలుపుకుం టున్నానని కళ్యాణదుర్గం స్థానంలో తెలుగుదేశం విజయబావుటా ఎగురవేసేం దుకు స్థానిక టిడిపి నాయకులను కలుపుకొని ముందుకెళతానన్నారు. మాజీ ఎం ఎల్‌ఏ హనుమంతరాయచౌదరి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉమా మహే శ్వరనాయుడు తదితర కళ్యాణదుర్గం ప్రాంత టిడిపి నాయకులను కలుపు కొని ఎన్నికల ప్రచారంలో తెలియజేస్తానన్నారు. ఒక నిర్మాణ సంస్థ అధినే తగా గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నో రహదారులు, బ్రిడ్జిలను తక్కువ కాలంలో సౌకర్యవంతంగా నిర్మించి ప్రజల్లో జిల్లా అభివృ ద్ధిలో తాను కీలకంగా కూడా పనిచేసినట్లు ఆయన గుర్తు చేశారు. వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సా గునీటి సౌకర్యాలు తక్కువ. తాను ఎం ఎల్‌ఏగా గెలిచిన తరువాత బిటిపి ప్రాజెక్టును పూర్తి చేసి కళ్యాణ దుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యాలు పెంపోందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆ ప్రాంతానికి నీళ్ళిచ్చి రైతుల హృదయాల్లో నిలిచిపోవాలని ఆశ వుందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెనుకొండ వద్ద కియా పరిశ్రమను ఏర్పాటు చేసి రాయల సీమలోనే గుర్తింపు తెచ్చుకున్నారని రాబోయే రోజుల్లో తమ నేత చంద్ర బాబు నాయుడు సహకారం వల్ల కళ్యాణదుర్గం ప్రాంతంలో కూడా యు వత కోసం పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కరోనా సమయంలో జిల్లాలో ఎంతో మంది ప్రజ లను తాము స్వచ్ఛందంగా ఆదుకున్నామని రాబోయే రోజుల్లో కళ్యాణ దుర్గం ప్రాంతంలో కూడా తమ వంతు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా కొన సాగిస్తామన్నారు. కళ్యాణదుర్గం ప్రాంత ప్రజలకుక టిడిపి కార్యకర్తలను నాయకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండేందుకు కళ్యాణదుర్గంలోనే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నానని ఆయన వెల్లడించారు. ఇప్పటికే ఎన్ని కల ప్రచారాన్ని ప్రారంభించానని ప్రజల నుంచి ఎక్కడ చూసినా మంచి స్పందన వస్తోందని అమిలినేని సురేంద్రబాబు వెల్లడించారు.

అమిలినేని సురేంద్రబాబు

భక్తుల కోర్కెలు తీర్చే సిద్ధాసనుడు హేమావతి హేంజేరు సిద్ధేశ్వరుడు

- భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శైవ క్షేత్రం
- మార్చి8 నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అమరాపురం,మార్చి 3,ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలోని మానవాకృతిలో భక్తులకు ఈశ్వరుడు దర్శనం ఇవ్వడంతో పాటు సిద్ధా సనుడిగా కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితుడుగా హేమావతి శ్రీ హేంజేరు సిద్ధేశ్వర స్వామి దర్శన ్‌మిస్తున్నారు.ఆంధ్రతో పాటు తమి ళాడు,కర్ణాట క,తెలంగాణ ప్రాంతాల భక్తులకు కోరిన కొర్కెలు తీర్చే కామధేనువుగా అవతరి ంచారు.78 శతమానంలో నోళంబరాజులు చిత్ర శేఖర్,సోమశేఖర రాజుల పరిపాలన సమయంలో మూల పంచలింగాల ప్రతిష్టాపన నిర్వహించారు.హేమవతి రాజ్య పరిపాలన సమయంలో నోళంబ రాజులకు సంతానం లేని కారణంగా మాన వాకృతిలో ఉన్న ఈశ్వరుని రూపంలోని శివుని విగ్రహం ప్రతిష్టాపన చేశారు.ముఖ్యంగా అసనాల్లో సిద్ధాస నం, పద్మాసనం,మందాసనం,ఈ మూడు అసనాల్లో భక్తుల ఇష్టార్జాన్ని సిద్ధించే పవిత్రంగా భావించే సిద్ధాసనంతో కూడిన ఈశ్వ రుని విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు.చతుర్జాకారంలో కూర్చోని త్రిశూలం, డమరుకం, బ్రహ్మకపాలం, అభయ హస్తలతో కూర్చున్న స్వామిని ప్రతిష్టాపన చేయడంతో పాటు భక్తిశ్ర ద్ధలతో పూజలు నిర్వహించారు.దీని ప్రతిపలం కారణం గా నోళంబ రాజు కుటుంబానికి అడబిడ్డ జన్మించింది.అమే పేరే హైమావతిగా నామ కరణం చేశారు.రాను రాను హైమావతి పేరు మారి హేమావతిగా పిలువబ డింది. నోళంబరాజుల పరిపాలన సమయంలో వేధ పాఠశాలలు, సంఘీతం.నృత్య పాఠశాలలు నిర్వహించినట్లుగా ఇక్కడున్న శిలా శాసనాల ద్వారా తెలుస్తుం ది.ఈ క్షేత్రం ముందు దోడ్డేశ్వర స్వామి మల్లేశ్వర స్వామి, విరుపక్షేశ్వర స్వామి,సోమలింగేశ్వర,చిత్రలింగేశ్వర దేవాలయాలు దర్శనమిస్తున్నా యి. హేమవతి క్షేత్రం చుట్టూ ఒక కిలోమీటర్ చుట్టూ ఎక్కడ త్రవ్వీ న కూడా శివలింగాలు,విష్ణు విగ్రహాలు,శివుని విగ్రహాలు,నంది మరియు దేవి విగ్రహాలు దయటపడడం జరు గుతున్నది.కోన్ని విగ్రహాలను మీజియం నందు బద్రపరి చారు.పురాతణ చరిత్ర కలిగిన హేమవతి సిద్ధేశ్వర స్వామి దేవాలయంకు విచ్చేసిన భక్తులకు నేటికి కూడా సమస్యలు వెంటాడు తూనే ఉన్నా యి.త్రాగునీటి సమస్య మరుగు బోడ్లు,న్యానవు వాటికలు లేకపోవడం ద్వారా భక్తులు ఇబ్బందులు పడుతున్నా ్‌ం.అనేక మంది పాలకులు మారినా కూడా దేవాలయ అభిఆవృద్ధికి కృషి చేయలేదని విమర్శలు భక్తుల నుండి వ్యక్తమ వుతున్నాయి.8 నుండి సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలు ప్రారం భం.హేమావతి హేంజేరు సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు శివరాత్రి పం డుగను పురస్కరించుకోని ఈ నెల 8 నుండి 15వ తేది వరకు బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంజు నాథ్,దేవాదాయ శాఖ విస్తరణ అధికారి ఎం.హెచ్, నరసింహమూర్తి తెలిపారు. 8న మహాశివ రాత్రి రుద్రా భిషేకం, 9న భానుపల్లకి ఉ త్స వాలు, 10న అగ్నిగుండం,11న సిని మినోత్సవం, 12న చిన్న రథోత్స వం, 13 బ్రహ్మరథోత్స వం, 14 వసంతో త్స వం,15న శాయవోత్స వ కార్యక్రమా లను వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కో న్నారు. భక్తులకు ఏలాంటి ఆబ్బంది లేకుండా అన్ని సౌకర్యలను కల్పిస్తున్న ట్లు వారు పేర్కోన్నారు.విచ్చేసిన భక్తులకు శ్రీ హేంజేరు సిద్ధేశ్వరస్వామి అన్న దాసోహ కమిటీ ఆధ్వర్యంలో వేలాధిగా తరలి వచ్చే భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని కేడా ఏర్పాటు చేశారు.సిద్ధేశ్వర స్యామి ద్రభ్మోత్సల సంబ రృ ంగా హలుకూరు గ్రామానికి చెందిన బెంగళూరు శ్రీధర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి సంఘం తరుపున త్రాగునీటి సౌకర్యాన్ని మరియు మంజిగ పంపిణి చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.అదేవిదంగా గ్రా మ పంచాయతీ సర్పంచ్ తాప్పేస్వామి గ్రామ కార్యదర్శి నరేష్ బాబుల ఆధ్వ ర్యంలో పరిశుధ్యం మరియు త్రాగునీరు సౌకర్యనికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నా రు.ముఖ్యంగా భక్తుల సౌకర్యర్తం ఏపిఎస్ ఆర్టిసి అధికారులు మడకశిర, కళ్యాణదుర్గం, అమరాపురం, అగళి, రోళ్ళ.గుడిబండ తదితర ప్రాంతాల ను ండి వచ్చేందుకు ప్రత్యుక బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం శిరా,హిరియురు ప్రాంతాల నుండి భక్తులు వచ్చేందుకు కెఎస్ ఆర్టిసి అధికారులు ప్రత్యేక బస్సులకు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుచున్నారు.

హేమావతి సిద్ధేశ్వర స్వామి

ఆంధ్రాలో చంద్రబాబు,జగన్ చూస్తే జాలేస్తోంది,ఎన్నికల్లో వైసిపి,టిడిపిలను సాగనంపాలి - సీపీఐ రాష్ట్రకార్యదర్శి రామక్రిష్ణ

అనంతపురం మార్చి 3 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో టిడి-గిపి అదినేత చంద్రబాబునాయుడు,సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని చూస్తే జాలేస్తోంది వీరుఇద్దరూ రాష్ట్రంలో ఒకరినొకరు పోటీపడుతూ కేంద్రంలో అదికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వనికి దాసోహం అంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ అన్నారు.ఆదివారం అనంతపురంలో జరిగిన విలేకర్లసమావేశంలో సిపిఐ నేతలు జగదీష్,జాఫర్ తోకలసి ఆయన మాట్లడారు.భవిష్యత్‌లో జరగనున్న పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో నోటిఫికేషన్ రాకమునుపే అదికారపార్టీలు తాయిలాల తో ఓటర్లను ప్రభావితం చేసే పనిలోపడ్డారని విమర్శించారు.ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయకముందే అధికారంలో ఉన్న పార్టీల అభ్యర్థులు కుక్కర్లు,దుస్తులు,అదిక మొత్తంలో డబ్బులు పంపిణీ చేస్తున్నరని ధ్వజమెత్తారు.ప్రధాని నరేంద్రమోది భారతదేశరాజకీయ వ్యవస్థలకున్న విలువలను దిగజార్చుతున్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష పార్టీల పట్ల మోది పక్కా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఏకరువు పెట్టారు.ఇప్పటివరకు దేశానికి 13 మంది ప్రధానమంత్రులు మారారని అయితే మోదీలాంటి దగుల్బాజీ ప్రధాని మరెవ్వరూ లేరని అగ్రహం వ్యక్తంచేశారు.ప్రతిపక్షపార్టీలన్ని అవినీతి పార్టీలని చెపుకుతిరిగే ప్రధానిమోది ఎన్డీయే కూటమిలో ఎవరు చేరినా వారిని పునీతుల్లా చూస్తున్నాడని మం డిపడ్డారు.12 కేస్సుల్లో ముద్దాయిగా ఉంటూ బెయిల్ పై ఉన్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారి దయాదాక్షనాల పై బ్రతుకుతున్నాడని ఘూటైన వ్యాఖ్యలుచేశారు.బీజేపీ పదేళ్ళ పాలనలో జగన్ ఏనాడు వారిని విబేదించిన సందర్భలు లేవనిగుర్తుచేశారు.మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ను 53 రోజులు జైలుకు పంచేలా చేసింది బిజెపి నేత లేనని చెప్పుకొచ్చారు.చంద్రబాబును చక్రబందంలో ఇరికించారని మోది బ్లాక్ మెయిల్ రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తోందిని అగ్రహంవ్యక్త ంచేస్తున్నారు. చంద్రబాబు అరెస్టు సూత్రదారి మోదీ అయితే పాత్రదారి వైఎస్‌జగన్ అని స్పష్టంచేశారు.రాష్ట్రంలో వైసీపీ,టిడిపిలకు ప్రజాబలం ఉండికూడ కేంద్ర ంచేతిలో కీలుబొమ్మల్లా తయారైయారని ఎద్దేవాచేశారు. ఎవరు ఎవరితో పొత్తుపె ట్టుకున్నారో ఇప్పటికీ స్పష్టతలేదన్నారు.175 అసెంబ్లీ,25లోక్‌సభ స్థానాలకు అభ్యర్తులను తయారుచేస్తున్నామని ఇప్పటికి 14 స్థానాలకు అభ్యర్థులను ఖరారుచేశామని చెప్పడం జాలేస్తుందన్నారు.జగన్,చంద్రబాబు ఆంధ్ర పౌరుషాన్ని తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీవీదులో మంట గలుపుతున్నారు.మోది మూడవ సారి అదికారంలోకి వచ్చి హ్యాట్రిక్ పిఎంగా ఉండాలని యోచిస్తున్నాడు.వందరోజుల్లో ధరలు తగ్గిస్తామని నిరుద్యోగులకు సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని నల్లధనాన్ని వెలికితీసి పేదోడికి పంచుతామని ప్రగలాఫలు పలికిన మోదీ ఏ ఒక్కటీ నెరవేర్చిన పాపాన పోలేదు.బ్యాకుంల నుండి 10లక్షల కోట్లురూపాయలు కార్పొరేటు కంపెనీలకు ధారదత్తం చేశారు.అందులో 28 మంది గుజరాత్ వారని వాం ్‌తా విదేశాలకు వెళ్లిపోగా ఒక్కరుమాత్రం బెంగుళూరులో ఉన్నా రన్నా రు.ఇలాంటి దుర్మార్గమైన బీజేపీ ప్రభుత్వన్ని గద్దెదింపడానికి ప్రజల ందరు మాతో కలసిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి,మల్లికార్జున,కార్యవర్గసభ్యలు తదితిరులు పాల్గొన్నారు.

బాబు భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు... ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఎలా ఇస్తాడు ?

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

హజరైన మహిళా సంఘ సభ్యులు

కదిరి, మార్చి 3, ప్రభాతవార్త : బాబు భవిష్యత్తుకే గ్యారెంటీ లేనప్పుడు రాష్ట్ర ప్రజలకు గ్యారెంటీ ఎలా ఇస్తాడంటూ రాష్ట్ర పం చాయితీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతి పక్షనేత చంద్రబాబు నాయుడుపై ధ్వజమెత్తారు. ఆదివారం కదిరి రూరల్ మండలంలోని మహిళా సంఘ సభ్యులకు ఆసరా పంపిణీ కార్యక్ర మం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించారు. కార్యక్ర మానికి మంత్రి పెద్దిరెడ్డితో పాటు వైసిపి సమన్వయకర్త మగ్బుల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... అబద్దపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఒక్క హామీనైనా నెరవేర్చాడానని అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షలు ఉద్యోగాలు ఊడగొట్టిన ఘనత బాబుదే అన్నారు. ద్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు చేసిన మోసం వల్లనే వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ పథకాలకు జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజా సంకల్ప యాత్ర లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత జగన్‌దే అన్నారు. మహి ళా సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిని రెండవ సారి గెలిపిం చుకుని రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఇక్కరూ తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీఛైర్మెన్ బోయ గిరిజమ్మ, మాజీ సమన్వ యకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పరికి నజిము న్నిసా సాదిక్, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్, డాక్టర్ బ త్తల వెంకటరమణ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి పెద్దపీట

-- రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యాశంకర్‌నాయక్

మాట్లాడుతున్న వడిత్యాశంకర్‌నాయక్

శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 03, ప్రభాతవార్త ప్రతినిధి,

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మో హన్‌రెడ్డి పెద్దపీట వేసస్తున్నారని, ముఖ్యంగా షెడ్యులు కులాలు, తెగలు, మై నార్టీ, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశేషకృషి చేస్తున్నారని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యాశంకర్‌నాయక్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలో సాయి అరామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికి ఎంతో పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, విప్లవాత్మక సంస్కరణలతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుస్తునే మరోవైపు పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమమే ధ్యేయ ంగా సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం సంక్షే మం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతుందన్నారు. గతంలో ఎన్న డు లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, ఆర్థిక ఉపాధి అవకాశాలకు ఎంతో ప్రాధా న్యత ఇచ్చిందన్న విషయం ప్రజ లు గుర్తించాలన్నారు. ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేసి షెడ్యులు తెగల ప్రజలు ఆర్థిక ంగా, సామాజికంగా తీర్చిదిద్ద డమే కాక సామాజిక న్యాయం కల్పి స్తున్న ఘనత ముఖ్యమ ంత్రి కే దక్కుతుందన్నారు. తం డాల లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో తనవంతు కృషిచేస్తున్నాని వడిత్యాశంకర్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రామ్, గిరిజన ప్రజా సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు మలికార్జుననాయక్, రాయలసీమ జోన్ యువజన అధ్యక్షులు భాస్కర్‌నాయక్, సోమ్లానాయక్, సుమతి భాస్కర్‌నాయక్, శివానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రంగులు మారుతున్న రాజకీయం

- రాజకీయలబ్ధికోసం సిద్ధాంతాలకు తిలోదకాలు - నాయకుల పార్టీల ఫిరాయింపులపై కార్యకర్తల్లో ఆయోమయం - జెంటిల్‌మేన్ అభ్యర్థులకోసం టిడిపి, వైకాపాల వెదుకులాట

నల్లమాడ మార్చి 03 ప్రభాతవార్త,

2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జిల్లా రాజకీయం రంగులు మార్చుకుంటూ వేడెక్కిస్తోంది. దశాబ్దాలుగా ఒకేపార్టీని అంటిపెట్టుకొని ప్రజాక్షేత్రంలో పోరాడుతూ వచ్చిన నాయకలు మారిన రాజకీయ సమీకం ్‌ణాలతో తమ సిద్ధాంతాలకు సైతం తిలోదకాలిచ్చి ప